మనం
గోదావరి జిల్లాలు
శుక్రవారం । 20 । జూలై । 2018 | పేజీలు : 8




# '' ఇ-ట్యాబ్స్ సాఫ్టవేర్''పై వర్క్‌షాప్

కాకినాడ, జూలై 19(మనం న్యూస్):

జెఎన్‌టియుకె ప్రాంగణంలో గురువారం ఉదయం 10 గంటలకు సివిల్ సెమినార్ హాలు నందు '' ఇ-ట్యాబ్స్ సాఫ్టవేర్'' అను అంశంపై వారం రోజుల పాటు టెక్విప్-3 నిధుల సహాయంతో వర్క్‌షాప్ నిర్వహించుచున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానిక ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొ కె.పూర్ణానందం విచ్చేయగా గౌరవ అతిథులుగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ జివిఆర్.ప్రసాదరాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ బి.బాలకృష్ణ విచ్చేశారు. సివిల్ విభాగధిపతి డా ఎం.స్వరూపరాణి వర్క్‌షాప్‌నకు కన్వీనర్‌గా వ్యవహరించగా ఎస్.షమీ నాబాను సమన్వయకర్తగా వ్యవహరించుచున్నా. తిరుపతి ఎస్ఎస్ఎస్ క్యాడ్ సెంటర్ నుంచి విచ్చేసిన మహేష్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెక్టార్ ప్రొ.కె. పూర్ణానందం మాట్లాడుతూ త్రీ డైమెన్షన్‌స సాఫ్ట్‌వేర్ చాలా ప్రసిద్ధి గాంచినది, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ సంబంధించిన పరిశ్రమలలో స్ట్రక్చరల్ డిజైన్ , ఎనాలిసిస్‌కు ఈ సాఫ్ట్‌వేర్‌ను జతపర్చి అద్భుతమైన డిజైన్లను రూపొందించుటకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, బీటెక్, ఎంటెక్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.